# యేసుక్రీస్తు ఎవరు? (1వ భాగం)

ఇది బైబిలు నిజంగా ఏమి బోధిస్తోంది? అనే పుస్తకంలో 4వ అధ్యాయం నుండి తీసుకున్న సమాచారం.
ఈ పుస్తకం www.jw.org/te వెబ్‌సైట్‌లో ఉంది.

**ఉద్దేశం:** మీరు ఏమి నమ్ముతున్నారో, ఎందుకలా నమ్ముతున్నారో ఆలోచించండి. ఈ విషయంలో బైబిలు ఏమి చెప్తుందో జాగ్రత్తగా పరిశీలించి, ఇతరులకు వాటిని ఎలా వివరించవచ్చో తెలుసుకోండి.



## యేసు ఒక మంచి వ్యక్తి మాత్రమేనా?

### 1 మీరేం నమ్ముతున్నారు?

కాదని కొంతమంది ఎందుకంటారు?

అవునని కొంతమంది ఎందుకంటారు?

**మీరు** ఏమంటారు?

ఎందుకలా అనుకుంటున్నారు?



www.jw.org © 2015 Watch Tower Bible and Tract Society of Pennsylvania

## 2 బైబిలు ఏమి చెప్తుందో పరిశీలించండి

### యేసు గురించి నిజం తెలుసుకోవడం చాలా ముఖ్యం.

(బైబిలు బోధిస్తోంది పుస్తకంలో 4వ అధ్యాయం, 1-3 పేరాలు చూడండి.)

### యోహాను 17:3 చదవండి.

ఈ వచనం ప్రకారం యేసు గురించి (ఆయన తండ్రి గురించి) 'ఎరగడం' లేదా తెలుసుకోవడం మనకు ఎలాంటి ప్రయోజనాలు తీసుకొస్తాయి?

### యోహాను 14:6 చదవండి.

యేసు గురించి తెలుసుకోకపోయినా నిత్యజీవం పొందగలమా? మీ జవాబుకు కారణం కూడా రాయండి?



ఎప్పుడూ కలవనివాళ్లను కనిపెట్టడానికి ఫోటోలో ఉన్న వివరాలు ఎలా సహాయం చేస్తాయో, అదే విధంగా బైబిలులో ఉన్న ఎన్నో ప్రవచనాలు మెస్సీయను కనిపెట్టడానికి సహాయం చేస్తాయి


www.jw.org © 2015 Watch Tower Bible and Tract Society of Pennsylvania

## వాగ్దాన మెస్సీయ అవ్వడానికి యేసును భూమ్మీదికి ఆయన తండ్రి పంపించాడు.

(బైబిలు బోధిస్తోంది పుస్తకంలో 4వ అధ్యాయం, 4-9 పేరాలు చూడండి.)

### మీకా 5:2; మత్తయి 2:1, 3-6 చదవండి.

యేసు పుట్టుక, వాగ్దానం చేయబడిన మెస్సీయ గురించిన ఒక ప్రవచనాన్ని ఎలా నెరవేర్చింది?

### మత్తయి 3:16, 17; యోహాను 1:32-34 చదవండి.

యేసును దేవుడే పంపించాడని బాప్తిస్మమిచ్చు యోహాను ఎందుకు బలంగా నమ్మాడు?

వాగ్దానం చేయబడిన మెస్సీయ యేసేనని మీరు ఎందుకు నమ్ముతున్నారు?



www.jw.org © 2015 Watch Tower Bible and Tract Society of Pennsylvania

## 3 ఇలా వివరించండి

ఎవరైనా ఇలా అంటే . . .

**యేసు చాలా కాలం క్రితం జీవించిన ఒక మంచి వ్యక్తి, అంతే.**

మీరిలా చెప్పవచ్చు . . .

**యేసు ఒక మంచి వ్యక్తి అని నేనూ ఒప్పుకుంటా. కానీ ఆయన కేవలం ఒక మంచి వ్యక్తే కాదు అంతకంటే ఎక్కువే అని నేను ఎందుకు నమ్ముతున్నానంటే . . .**

మీరు వాళ్లకు ఏ వచనం చూపిస్తారు?

వాళ్ల అభిప్రాయాన్ని మనసులో ఉంచుకుని మీరు ఈ వచనాన్ని ఎలా వివరిస్తారు?

ఎవరైనా ఇలా అంటే . . .

**యేసు మెస్సీయ కాదు; ఆయన మెస్సీయ అని అందరు అనుకునేలా పరిస్థితులను మలచుకున్నాడు అంతే.**

మీరిలా చెప్పవచ్చు . . .

**చాలామంది మీరు అన్నట్టే అనుకుంటారు కానీ యేసు చేతిలో లేని ఒక పరిస్థితి మీకు చూపిస్తాను . . .**

మీరు వాళ్లకు ఏ వచనం చూపిస్తారు?

వాళ్ల అభిప్రాయాన్ని మనసులో ఉంచుకుని మీరు ఈ వచనాన్ని ఎలా వివరిస్తారు?



www.jw.org © 2015 Watch Tower Bible and Tract Society of Pennsylvania